## గ్రామాల్లో ప్రత్యేక సర్వసభ్య సమావేశాలు



బీర్కూర్ మండలం దామరంచలో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి భాగ్యలక్ష్మి

నస్రుల్లాబాద్, జూలై 4 : బీర్కూర్, నస్రుల్లాబాద్ మండలాల్లోని బీర్కూర్, దామరంచ, భైరాపూర్, నస్రుల్లాబాద్, మైలారం, మిర్జాపూర్ తదితర గ్రామాల్లో గురువారం రైతుభరోసా పథకంపై గ్రామాల్లో ప్రత్యేక సర్వసభ్య సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, రైతులు రైతు భరోసాపై రైతుల అభిప్రాయాలను సేకరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి భాగ్యలక్ష్మి, స్పెషల్ ఆడిట్ అధికారులు వెంకట్‌రెడ్డి, రామ్మోహన్, విండో చైర్మన్లు గంగారాం, రాంబాబు, రామకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి హాకీ పోటీలకు జిల్లా వాసి ఎంపిక



శ్రావ్య

కామారెడ్డి, జూలై 4 : హైదరాబాద్‌లోని గచ్చిబౌలి హాకీ స్టేడియంలో ఇటీవల నిర్వహించిన జూనియర్ మెన్ అండ్ ఉమెన్ సౌత్ జోన్ సెలక్షన్స్‌లో కామారెడ్డి జిల్లా మాచారెడ్డిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీఈసీ చదువుతున్న శ్రావ్య జాతీయ స్థాయి జూనియర్ సౌత్ జోన్ క్రీడా పోటీలకు ఎంపికైంది. ఈ నెల 10 నుంచి 17వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లాలో నిర్వహించే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటుంది. జిల్లా నుంచి ఎంపిక కావడంపై కామారెడ్డి జిల్లా హాకీ అసోసియేషన్ తరఫున ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక




రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

కామారెడ్డి, జూలై 4 : జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో గురువారం అండర్ 8, 10, 12 క్రీడాకారులకు రాష్ట్ర పోటీల కోసం జిల్లాస్థాయి సెలక్షన్స్ నిర్వహించారు. ఈ పోటీల్లో 280 పైగా విద్యార్థులు పాల్గొని అత్యుత్తమ ప్రతిభ చూపిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 7వ తేదీన గోపిచంద్ అకాడమీ (గచ్చిబౌలి) హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, కార్యదర్శి అనిల్ కుమార్, బాధ్యులు రంగ వెంకటేశ్వర్ గౌడ్, నవీన్‌కుమార్, నరేశ్‌రెడ్డి, శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, వెంకటి, మోహన్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన ప్రత్యేకాధికారులు



లింగంపేట మండల ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన డీఈవో రాజుకు సన్మానం చేస్తున్న ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది



బీర్కూర్ మండల ప్రత్యేకాధికారిగా బాధ్యతలు స్వీకరిస్తున్న మైన్స్ ఏడీ నగేశ్

ఎల్లారెడ్డి/ లింగంపేట/ నాగిరెడ్డిపేట/ రామారెడ్డి/నస్రుల్లాబాద్/బీబీపేట్/రాజంపేట్, జూలై 4: ఎంపీపీ, జడ్పీటీసీల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం మండలాలకు ప్రత్యేకాధికారులను నియమించింది. లింగంపేట మండల ప్రత్యేక అధికారిగా జిల్లా విద్యాశాఖాధికారి రాజు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు ఆయనను ఎంపీడీవో నరేశ్‌తోపాటు కార్యాలయ సిబ్బంది శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ పవన్ తదితరులు పాల్గొన్నారు. ఎల్లారెడ్డి మండల ప్రత్యేకాధికారిగా ఆర్డీవో మన్నె ప్రభాకర్ బాధ్యతలు స్వీకరించారు. ప్రత్యేకాధికారిగా బాధ్యతలను చేపట్టిన ఆయనను ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. నాగిరెడ్డిపేట మండల ప్రత్యేకాధికారిగా బాధ్యతలను స్వీకరించిన ఏడీఏ వీరాస్వామిని ఎంపీడీవో పర్బన్నతోపాటు జడ్పీటీసీ మనోహన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రాజ్‌దాస్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది సన్మానించారు. రామారెడ్డి మండల స్పెషల్ ఆఫీసర్‌గా జిల్లా మత్స్యశాఖ అధికారి వరదారెడ్డి బాధ్యతలను చేపట్టగా.. ఎంపీడీవో సవితారెడ్డి, ఏపీవో ధర్మారెడ్డి, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. నస్రుల్లాబాద్ మండల ప్రత్యేకాధికారిగా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, బీర్కూర్ మండల ప్రత్యేకాధికారిగా మైన్స్ ఏడీ నగేశ్ బాధ్యతలను స్వీరించారు. బీబీపేట్‌లోని మండల పరిషత్ కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్‌గా జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారిణి రమ్య బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రమ్యకు కార్యాలయం సిబ్బంది శాలువా కప్పి మొక్కలు అందజేసి స్వాగతం పలికారు. రాజంపేట మండల పరిషత్ కార్యాలయంలో పశు సంవర్ధక శాఖ అధికారి రోహిత్‌రెడ్డి బాధ్యతలు సీకరించారు.

## బీజేపీ నూతన కమిటీ ఎన్నిక

మాచారెడ్డి, జూలై 4 : బీజేపీ మాచారెడ్డి మండల కమిటీని గురువారం ఎన్నుకున్నారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పొన్నాల వెంకట్‌రెడ్డి, మండలాధ్యక్షుడు బూస సురేశ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల ప్రధాన కార్యదర్శులుగా రాజశేఖర్, పుట్టకోక్కుల నర్సింహులు, ఉపాధ్యక్షులుగా భరత్‌యాదవ్, క్రాంతి, రమేశ్, సాయిరాంగౌడ్, కిషన్‌గౌడ్, వేణుగోపాల్‌రెడ్డి, కిసాన్ మోర్చాగా ఓదేలు, బీజేవైఎం మోర్చా అధ్యక్షుడిగా రాచర్ల కళ్యాణ్, మహిళా మోర్చా అధ్యక్షురాలిగా దుబ్బాక రజిత తదితరులను ఎన్నుకున్నారు. గ్రామాల్లో పార్టీ బలోపేతానికి పనిచేయాలని సూచించారు.

**ఎమ్మార్పీఎస్ గ్రామకమిటీ..**

మాచారెడ్డి మండలంలోని అక్కాపూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు బట్ట రమేశ్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీని గురువారం ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా యుగేందర్, ఉపాధ్యక్షులుగా రమేశ్, సురేశ్, ప్రధాన కార్యదర్శిగా గుండెల్లి చంద్రం, బట్ట రవి, గడ్డం నర్సయ్య, దుర్గయ్య తదితరులను ఎన్నుకున్నారు.

## నర్సరీ పరిశీలన



బస్వాపూర్‌లో నర్సరీని పరిశీలిస్తున్న మండల ప్రత్యేకాధికారి రజిత, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్

భిక్కనూరు, జూలై 4 : మండలంలోని బస్వాపూర్‌లో ఉన్న నర్సరీని మండల ప్రత్యేక అధికారి రజిత, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ గురువారం పరిశీలించారు. మొక్కల సంరక్షణపై నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అనంతరం గ్రామ పంచాయతీని, అమ్మ ఆదర్శ పాఠశాల పథకం పనులను పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దయాకర్‌రెడ్డి ఉన్నారు.

## సెల్‌ఫోను అందజేత

రాజంపేట్, జూలై 4 : రాజంపేట మండలం బస్వన్నపల్లి గ్రామానికి చెందిన ఎలేటి నాగరాజు నెల క్రితం తన సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. రాజంపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సీఈఈఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి గురువారం బాధితునికి సెల్‌ఫోన్‌ను అందజేసినట్లు ఎస్సై సంపత్ తెలిపారు.

## జడ్పీటీసీలకు సన్మానం



జడ్పీటీసీలను సన్మానించిన జడ్పీ చైర్‌పర్సన్ దఫేదార్ శోభ

కామారెడ్డి, జూలై 4 : కామారెడ్డి జిల్లా పరిషత్ పదవీకాలం ముగిసినందున గురువారం జిల్లా కేంద్రంలోని జడ్పీ కార్యాలయంలో జడ్పీటీసీలను జడ్పీ చైర్‌పర్సన్ దఫేదార్ శోభ గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీలను శాలువా, పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ పరికి ప్రేమ్ కుమార్, డీఆర్డీవో చందర్ నాయక్, జడ్పీటీసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ లైటింగ్ ప్రారంభం



సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందుప్రియ

కామారెడ్డి, జూలై 4 : జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పరిధిలో ఉన్న దేవునిపల్లిలో సెంట్రల్ లైటింగ్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందుప్రియ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేవునిపల్లి ప్రజల విజ్ఞప్తి మేరకు దేవునిపల్లి హైస్కూల్ నుంచి దేవి విహార్ వరకు సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మెన్ వనిత, మున్సిపల్ కమిషనర్ సుజాత, కౌన్సిలరులు కాసర్ల గోదావరి, పాత కృష్ణమూర్తి, కృష్ణాజి, చాట్ల వంశీ పాల్గొన్నారు.

# విద్యా సంస్థల బంద్ విజయవంతం



జిల్లా కేంద్రంలో పాఠశాలలను బంద్ చేయిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

కామారెడ్డి/లింగంపేట/గాంధారి, జూలై 4 : జిల్లా వ్యాప్తంగా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన విద్యా సంస్థల బంద్‌ను విజయవంతమైంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేపర్ లీకేజ్‌తో 24 లక్షల మంది విద్యార్థులు రోడ్డున పడ్డారని అన్నారు. నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ చైర్మన్ ప్రదీప్‌కుమార్ జోషి రాజీనామా చేయాలన్నారు. విద్యాసంస్థల బంద్‌కు ప్రైవేట్ యాజమాన్యాలు, విద్యార్థులు స్వచ్ఛందంగా సహకరించారని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు ఐరేని సందీప్, సురేశ్, విఠల్, నరేందర్, మణికంఠ, భరత్, సురేశ్, కార్తిక్, రాహుల్ నాయకులు పాల్గొన్నారు. లింగంపేటలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను కాంగ్రెస్ పార్టీ నాయకులు మూసివేయించారు. వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు మేరకు నిర్వహించిన బంద్‌లో సుప్పాల రాజు, రామాగౌడ్, నగేశ్, ఖయ్యూమ్, రియాజ్, వేణు తదితరులు పాల్గొన్నారు. గాంధారిలో నిర్వహించిన బంద్‌లో ఎస్ఎస్‌యూఐ నాయకులు సర్దార్ నాయక్, రహమత్, మోహన్, పీడీఎస్‌యూ నాయకుడు మోజీరాం తదితరులు పాల్గొన్నారు. నీట్ పేపర్ లీక్‌కు పాల్పడిన వారిని ప్రభుత్వం గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు.

# ప్రమాద ఘంటికలుగా విద్యుత్ తీగలు

- కూలేందుకు సిద్ధంగా స్తంభాలు
- వేలాడుతున్న వైర్లు
- పట్టించుకోని అధికారులు
- ఆందోళన చెందుతున్న రైతులు



డోంగ్లీ సబ్‌స్టేషన్ వద్ద కిందకు వేలాడుతున్న వైర్లు



వంగిన విద్యుత్ స్తంభాలు

డోంగ్లీ, జూలై 4: మండలంలో విద్యుత్ తీగలు ప్రమాద ఘంటికలను మోగిస్తున్నాయి. పలు ప్రాంతాల్లో వైర్లు ప్రమాదకరంగా మనిషిని తాకే ఎత్తులోనే వేలాడుతున్నాయి. డోంగ్లీలోని విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో డోంగ్లీ గ్రామానికి తాగునీటిని సరఫరా చేసేందుకు నిరంతర విద్యుత్ కోసం ప్రత్యేకంగా లైన్ ఏర్పాటు చేశారు. విద్యుత్ తీగలు చేతికి అందేలా కిందకు వేలాడుతున్నాయి. స్తంభాలు కూలేందుకు సిద్ధంగా ఉన్నాయా అన్నట్లు వంగిపోయాయి. పలువురు అధికారులు సబ్‌స్టేషన్‌లోనే ఉంటున్నా.. చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్య వైఖరితో పలు మూగ జీవాలు ప్రాణాలు కోల్పోయాయి. పలువురు రైతులు సైతం ప్రమాదాలకు గురయ్యాయి. ఇటీవల మండల కేంద్రంలో చిన్నపాటి వర్షం కురిసింది. దీంతో ఎర్తింగ్ వచ్చి మేక విద్యుదాఘాతంతో మృతిచెందింది. పొలాలు కోసే సమయంలో మిషన్లను తాకే ఎత్తులోనే ఉండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటివరకు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా.. ఫలితం లేకుండా పోయిందని వారు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్య వైఖరి వదిలి మరమ్మతు పనులు చేపట్టాలని మండల ప్రజలు, రైతులు కోరుతున్నారు.

### ప్రతిపాదనలు పంపాం..

డోంగ్లీ ఉపకేంద్రంలో మొత్తం 39 స్తంభాల కోసం ఆన్‌లైన్‌లో ప్రతిపాదనలు పంపించాం. అత్యవసరం ఉన్న ప్రదేశాల్లో మూడు స్తంభాలను ఏర్పాటుచేశాం. ఇప్పుడు మరమ్మతులు చేస్తామని అన్నా.. పంటలు వేశామని రైతులు ఒప్పుకోవడం లేదు. అక్టోబర్ నెలలో మిగిలిన స్తంభాలను వేసి మరమ్మతులు పూర్తిచేస్తాం.


*- రమేశ్, ట్రాన్స్‌కో ఏఈ, మేనూర్*

# కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేయాలి



ఎంఈవో వెంకటేశానికి వినతిపత్రం అందజేస్తున్న నిర్వాహకులు

ఎల్లారెడ్డి రూరల్, జూలై 4: పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో అందించే కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేయాలని మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎల్లారెడ్డి ఎంఈవో కార్యాలయంలో గురువారం వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కోడిగుడ్లకు ప్రభుత్వం రూ.ఐదు ఇస్తున్నదని, ప్రస్తుతం మార్కెట్‌లో గుడ్డు ధర రూ.ఏడు ఉన్నదని, దీంతో తాము ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అక్టోబరు 26వ తేదీ నుంచి విద్యార్థులకు అందించే అల్పాహారం కోసం కావాల్సిన వస్తువులు, వంట పాత్రలను ప్రభుత్వమే సరఫరా చేయాలని కోరారు. తమ సమస్యలను పరిష్కరించాలని లేదంటే విద్యార్థులకు భోజనాన్ని అందించలేమని పేర్కొన్నారు. కార్యక్రమంలో సాయిలు, సంగీత, సక్రూ, లక్ష్మి, బాలమణి, రియాజుద్దీన్, ఆశామణి, సోఫియా, గంగామణి తదితరులు పాల్గొన్నారు.



బీమా చెక్కును అందజేస్తున్న పోస్టల్ అధికారులు

## పోస్టల్ బీమా చెక్కు అందజేత

గాంధారి, జూలై 4: తపాలాశాఖ ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు పోస్టల్ బీమా చెక్కును అధికారులు గురువారం అందజేశారు. మండల కేంద్రానికి చెందిన జబ్బర్ ఇటీవల మృతి చెందాడు. ఆయనకు తపాలా జీవిత బీమా ఉండడంతో.. పాలసీకి సంబంధించిన రూ.పది లక్షల 97 వేల బీమా చెక్కును తపాలాశాఖ ఎస్ఎస్‌పీవో జనార్దన్‌రెడ్డి.. మృతుడి భార్య అఫ్సకౌసర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎస్‌పీవో మాట్లాడుతూ.. తపాలాశాఖ అందిస్తున్న బీమా పాలసీలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పోస్టల్ ఇన్‌స్పెక్టర్ సుజిత్‌కుమార్, పోస్ట్‌మాస్టర్ రవీందర్, డీఐపీవో సురేందర్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, తపాలా సిబ్బంది నయీం, మసూమ్ తదితరులు పాల్గొన్నారు.


నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**

★I, KOTTE CHINNA BHOOLAXMI W/o KOTTE LINGANNA, R/o H.No. 4-40, Vill: Naleshwar, Mdl:Navipet, Dist: Nizamabad, T.G. Changed My Name as KOTTE BHULAXMI

NTZ-340162

**CHANGE OF NAME**

★I, SANDHA JYOTHI R/o. H.No.2-38, Vill: Kothapally, Mdl: Mupkal, Dist. Nizamabad. now changed my Surname as CHANDA JYOTHI W/O. CHANDA PEDDA REDDY

NTZ-340158

**CHANGE OF NAME**

★I, SANDHA PEDDA REDDY R/o. H.No. 2-38, Vill: Kothapally, Mdl: Mupkal, Dist. Nizamabad. now changed my Surname as CHANDA PEDDA REDDY S/O. CHANDA PEDDANNA

NTZ-340158

**WANTED**

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899.

NT-325758

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే, ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

"పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/- ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

GST వర్తించును

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


## రోడ్డుప్రమాదంలో ఒకరు మృతి

ఎల్లారెడ్డి రూరల్, జూలై 4: మండలంలోని కొట్టాల్ గేట్ వద్ద ఎల్లారెడ్డి – కామారెడ్డి ప్రధాన రహదారిపై గురువారం రెండు బైకుల ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందారు. ఎల్లారెడ్డి ఎస్సై మహేశ్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఎక్కపల్లి గ్రామానికి చెందిన బాలమ్మోళ్ల సురేశ్ (30) బైక్‌పై ఎల్లారెడ్డి వైపు వస్తున్నాడు. అదే సమయంలో భవానీపేట్ గ్రామానికి చెందిన ఇద్దరు బైక్‌పై లింగంపేటవైపు వెళ్తున్నారు. ఈక్రమంలో మూలమలుపు వద్ద రెండు బైకులు ఢీకొన్నాయి. దీంతో సురేశ్ తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి చిన్నాన్న పోచయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేశ్ తెలిపారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ



బీరువాను పరిశీలిస్తున్న ఎస్సై

గాంధారి, జూలై 4: తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిన ఘటన గాంధారిలో చోటు చేసుకున్నది. మండల కేంద్రంలోని వడ్లగల్లీలో నివాసం ఉండే కనుకంటి కవిత బంధువుల ఇంట్లో ఫంక్షన్ ఉండడంతో బుధవారం ఉదయం ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లింది. గమనించిన దుండగులు తాళం పగులగొట్టి చోరీకి పాల్పడ్డారు. గురువారం గమనించిన చుట్టుపక్కల వారు ఆమెకు సమాచారం ఇచ్చారు. ఆమె వచ్చి గమనించగా.. బీరువాలో ఉన్న తులం రెండు గ్రాముల బంగారంతోపాటు, ఐదు తులాల వెండి, కొంత నగదు అపహరణకు గురైనట్లు గుర్తించింది. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్సై ఆంజనేయులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

## వంతెన స్లాబ్ నిర్మాణ పనుల పరిశీలన



స్లాబ్ పనులను పరిశీలిస్తున్న డీఈఈ వెంకటేశ్వర్లు

నాగిరెడ్డిపేట, జూలై 4: మండలంలోని లింగంపల్లి కలాన్ గ్రామ శివారులో చేపట్టిన వంతెన నిర్మాణ పనులను నీటిపారుదల శాఖ డీఈఈ వెంకటేశ్వర్లు గురువారం పరిశీలించారు. లింగంపల్లి గ్రామస్తులు, పశువులకు కలుగుతున్న ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వం రూ.50 లక్షల నిధులను మంజూరు చేసినట్లు చెప్పారు. నాలుగు మాసాల క్రితం పనులు ప్రారంభించగా.. గురువారం వంతెనపై స్లాబ్ వేశారు. పనులను నాణ్యతతో పూర్తి చేసేవరకు సిబ్బందితో కలిసి అక్కడే ఉండి పర్యవేక్షించారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరానికి స్పందన



పరీక్షిస్తున్న ఆప్తాలమిస్ట్ హరికిషన్

ఎల్లారెడ్డి రూరల్, జూలై 4: ఎల్లారెడ్డి ప్రభుత్వ దవాఖానలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ, లయన్స్ క్లబ్ ఆఫ్ బాన్సువాడ వారి ఆధ్వర్యంలో గురువారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆప్తాలమిస్ట్ హరికిషన్ రావు మొత్తం 62మందిని పరీక్షించారు. వారిలో 19మందికి మోతిబిందు ఉన్నట్లు గుర్తించి ఆపరేషన్ నిమిత్తం బాన్సువాడ లయన్స్ క్లబ్ దవాఖానకు తరలించారు. పలువురికి అద్దాలు రాసి ఇచ్చారు. ఇద్దరికి కంట్లో తెల్ల పొర రావడంతో హైదరాబాద్‌లోని సరోజినిదేవి కంటి దవాఖానకు తరలించారు. కార్యక్రమంలో దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రవీంద్రమోహన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులకు సన్మానం



లింగంపేటలో ఎంపీపీ, జడ్పీటీసీలను సన్మానిస్తున్న అధికారులు



రామారెడ్డిలో..

**ఐదేండ్ల పదవీకాలం ముగియడంతో ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులను అధికారులు గురువారం సన్మానించారు. ఐదేండ్ల కాలంలో అధికారులు అందించిన సేవలను మరువలేమని ఈ సందర్భంగా స్థానిక ప్రజా ప్రతినిధులు పేర్కొన్నారు. లింగంపేట, రామారెడ్డిలో నిర్వహించిన కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులకు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి సత్కరించారు.**

**- లింగంపేట/ రామారెడ్డి, జూలై 4**